నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
4 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# నేడు ఓట్ల లెక్కింపు

- ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ
- అన్ని చర్యలు తీసుకున్న అధికారులు
- మూడంచెల భద్రత ఏర్పాటు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 144వ సెక్షన్ విధింపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేటి ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ మేరకు గుంటూరు జిల్లాలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాల.ఓట్ల లెక్కింపు నాగార్జున యూనివర్సిటీలో జరుగుతుంది. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు అధికారులు విస్తృత ఏర్పాటు చేశారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలోని మంగళగిరి, తాడికొండ, గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, ప్రత్తిపాడు, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాలతో పాటు గుంటూరు పార్లమెంటు ఓట్ల లెక్కింపు కూడా నాగార్జున యూనివర్సిటీలోనే జరుగుతుంది. ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతం వద్ద పోలీసులు విస్తృతంగా మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ లో పాల్గొనేందుకు. వైకాపా, తెలుగుదేశం, పోటీలో ఉన్న ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థుల తో పాటుగా కౌంటింగ్ ఏజెంట్లను అనుమతిస్తారు. ఇప్పటికే కౌంటింగ్ ఏజెంట్లకు పాసులు జారీ చేశారు. ఏజెంట్లు మద్యపానం సేవించినట్లయితే వారికి అనుమతి లేదు. ఇలాంటి వస్తువులను కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించరు. సెల్ఫోన్లను కూడా నిషేధించారు. సార్వత్రిక ఎన్నికలు, ఎన్నికల అనంతరం పల్నాడు జిల్లాలో జరిగిన అల్లర్లను దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లాలో హొటల్లు, సినిమా హాల్లో, ఇతర కేంద్రాలను పూర్తిగా మూసివేసి 144 వ సెక్షన్ విధించారు. ఎక్కడైనా గొడవలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కేంద్ర బలగాలను దింపి పోలీస్ ఉన్నతాధికారులు శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లా లో ఒక ఎస్ పి, ఆ జిల్లా కలెక్టర్ ను బదిలీ చేయగా, మరో ఎస్పీని సస్పెండ్ చేశారు. పలువురు పోలీస్ అధికారులను ఎన్నికల విధులకు దూరంగా ఉంచటంతో పాటు కొంతమందిని వీఆర్కి పంపించిన దాఖలాలు కూడా ఉన్నాయి. దీంతో పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తగా నియమితులైన జిల్లా ఎస్పీ కఠినంగా వ్యవహరిస్తోంది. ఎన్నికల గొడవల్లో తల దూర్చి లేనిపోని వివాదాల్లో కూరుకుపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్పి హెచ్చరిస్తున్నారు. దీంతోపాటు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా మద్యం షాపులను రెండు రోజులపాటు మూసివేయాలని అధికారులు

మిగతా 3వ పేజీలో





జిల్లా వ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా ఇచ్చే సరుకుల్లో కందిపప్పుకు కోత విధించారు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధర విపరీతంగా పెరగడమే కారణంగా చూపుతున్నాను. గోధుమ పిండి పంపిణీ కూడా అరకొరగా సరఫరా జరుగుతోంది.. గత కొన్ని నెలలుగా రేషన్ అంటే బియ్యం మాత్రమే ఇస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందనే విమర్శలు వస్తున్నాయి.బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు ధర విపరీతంగా పెరిగిపోయింది. ఆ భారం నుంచి తప్పించుకునే క్రమంలో రేషన్‌లో కందిపప్పును పక్కనపెట్టేశారనే ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ రేషన్ సరుకుల కోత జాబితాలో గోధుమపిండినీ కూడా చేర్చింది. గతంలో బహిరంగ మార్కెట్‌లో ధరలు పెరిగితే వాటిని క్రమబద్ధీకరించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం సబ్సిడీపై వాటిని రేషన్ స్టోర్లు, రైతుబజారుల ద్వారా పంపిణీ చేసేది. అయితే ప్రభుత్వం ధరల క్రమబద్ధీకరణ అనే విషయాన్నే విస్మరించింది. పైగా రేషన్ సరుకుల్లో వాటికి కోత వేసి కార్డుదారుల బాధలను పట్టించుకోవడంలేదన్న విమర్శలున్నాయి. రేషన్ సరుకుల కోత, మరోవైపు ధరల భారంతో పేదలు ఇక్కట్లు పడుతున్నా అటు అధికారులు, ఇటు పాలకులకు పట్టడంలేదు..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



# కందిపప్పు కోత

- నిరాశ నిస్పృహల్లో కార్డుదారులు
- బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న కందిపప్పు ధర
- అదుపు చేయలేని పౌరసరఫరాల శాఖ
- గోధుమ పిండికి కటకటే

గతంలో రేషన్ స్టోర్లు మిని మాల్స్‌గా ఉండేవి. సబ్సిడీపై బియ్యం, కందిపప్పు, గోధుమపిండి, పామాయిల్ తదితరాలను కార్డుదారులకు ప్రభుత్వం అందజేసేది. అయితే ప్రభుత్వం పౌరసరఫరాల వ్యవస్థ ప్రక్షాళన అంటూ పేదల పొట్టకొట్టింది. వ్యవస్థ ప్రక్షాళన ఏమో కానీ తమకు అందే సరుకుల్లో కోత పడిందని తెల్లకార్డుదారులు వాపోతున్నారు. ఇంటి వద్దకు రేషన్ అని చెప్తూ ఓ వాహనం, దానికో డ్రైవర్, హెల్పర్‌ను నియమించి కేవలం ఒక్కో లబ్ధిదారుడికి ఐదు కేజీల బియ్యంతో సరిపుచ్చుతోంది. రేషన్ సరుకుల్లో కందిపప్పు, గోధుమ పిండి పంపిణీని నిలిపివేసింది. తెల్లకార్డుదారులకు ఐదు నెలలుగా ప్రభుత్వం కందిపప్పు పంపిణీపై మొండిచేయి చూపుతున్నది. బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు కిలో ధర రూ.180 నుంచి రూ.190 వరకు ఉంది. మార్కెట్‌లో ధర పెరగడంతో ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసే కందిపప్పు కోసం కార్డుదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే రాయితీపై కందిపప్పు పంపిణీని పౌరసరఫరాల శాఖ పూర్తిగా విస్మరించింది. కందిపప్పు అడిగితే స్టాక్ లేదనే సమాధానంతో సరిపుచ్చుతున్నారు. ప్రభుత్వం కిలో కందిపప్పు రాయితీపై రూ.67కు ఇవ్వాల్సి ఉంది. ప్రైవేట్ మార్కెట్‌లో దాదాపు రూ.100 నుంచి రూ.110 వరకు అధికంగా ఉండటంతో కార్డుదారులు రాయితీ కందిపప్పు పంపిణీ చేయాలని కోరుతున్నా వీరి మొర ఆలకించే వారే కరువయ్యారు. కందిపప్పు ధర మార్కెట్‌లో పెరగడంతో ఆ భారం తప్పించుకునేందుకే సరఫరాను

మిగతా 3వ పేజీలో

## బియ్యం ధరలకు రెక్కలు

- పేదవారి గుండెల్లో రైళ్లు
- రోజు రోజుకి పెరుగుతున్న ధరలు

3 లో



## ఎన్టీఆర్ ఫౌండేషన్‌కి 2కోట్ల విరాళం




3 లో

# కరెంట్ అఫైర్స్

## జాతీయం



- రిపబ్లిక్ డే వేడుకల పరేడ్‌లో అందరూ మహిళలే ఉన్న పటాలం పాల్గొంది. ఈ తొలి ఆల్-విమెన్ కాంటింజెంట్‌కు కంటి వైద్యురాలు, మేజర్ శ్రిష్టి ఖుల్లర్ నేతృత్వం వహించనున్నారు.
- సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, నటులు మిథున్ చక్రవర్తి, విజయకాంత్, చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడిని పద్మ భూషణ్ వరించింది.
- 'ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన'ను ప్రారంభిస్తున్నట్టు ప్రధాని మోదీ తెలిపారు. కోటి ఇళ్లపైన రూఫ్‌టాప్ సోలార్‌ను అమర్చాలనేది దీని లక్ష్యం. ఈ నిర్ణయం వల్ల పేద, మధ్య తర గతి ప్రజల కరెంటు బిల్లుల ఖర్చు తగ్గడమే కాకుండా, భారత దేశం ఇంధన రంగంలో స్వయం సమృద్ధం అవుతుంది.
- అస్సాం లోని కాజిరంగా నేషనల్ పార్క్ లో అరుదైన గోల్డెన్ టైగర్ (బంగారు వర్ణపు పులి) కనిపించింది.
- భారత రిపబ్లిక్ డే వేడుకలలో కర్తవ్యపథ్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో ఈ బగ్గీని వినియోగించారు.

- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జ్ఞానవాపి మసీదులో పురాతన హిందూ దేవాలయం స్థానంలోనే జ్ఞానవాపి మసీదును నిర్మించారని భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తేల్చింది.
- 18వ లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 96 కోట్ల మందికి పైగా పౌరులు ఓటేసేందుకు అర్హులుగా ఉన్నారు. వీరిలో 47 కోట్ల మంది మహిళలు, 18 లక్షల మంది దివ్యాంగులు. ఉన్నారని, మొత్తం ఓటర్లలో 1.73 కోట్ల మందికి పైగా 18-19 ఏండ్ల వయస్కుల వారేనని ఎన్నికల సంఘం పేర్కొన్నది.
- బిహార్‌లో జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాఘట్‌బంధ న్‌కు గుడ్‌బై చెప్పిన నితీశ్‌కుమార్ మళ్లీ బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పట్నాలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.
- మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలపటంతో ఉద్యమ కారుడు మనోజ్ జరాంగే నిరసన దీక్షను విరమించారు.
- ప్రతి పదిలక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశం లోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక తొలి స్థానంలో ఉన్నది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరా బాద్ 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో, రంగారెడ్డి(349) ఆరో స్థానంలో నిలిచాయి. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ గురువారం విడుదల చేసిన ఆలిండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్-ఏఐఎస్‌హెచ్‌ఈ (2021-22)నివేదిక వెల్లడించింది.
- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ప్రముఖ సినీనటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించగా.. అందులో 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. తెలంగాణకు చెందిన ఐదుగురు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి పద్మశ్రీ అవార్డులకు ఎంపిక య్యారు.
- టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బౌలర్‌గా నెంబర్‌వన్ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మధ్యంతర బడ్జెట్‌ను ప్రతిపాదించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల కోసం మాత్రమే తాత్కాలిక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నామని, జూలైలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతామని చెప్పారు.
- ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. గత పదేండ్లలో దేశంలో దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తుందని అన్నారు. 2014కు ముందు భారత్‌లో 12 కోట్ల కార్లు విక్రయిస్తే, 2014 నుంచి 21 కోట్లకు పైగా కార్లు అమ్ముడయ్యాయని వివరించారు.
- మనీ లాండరింగ్ కేసులో జార్కండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో ఆయన రాజీనామా చేశారు. జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగా, పది రోజుల్లోగా అసెంబ్లీ బలం నిరూపించుకోవాలని ఆయననుగవర్నర్ ఆదేశించారు.
- భారత్‌లో 2022లో కొత్తగా 14.1 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఆ ఏడాది సుమారు 9.1 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు. ఎక్కువ శాతం భారతీయుల్లో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. పెదవు, నోరు, ఊపిరితిత్తులు క్యాన్సర్ కేసులు ఎక్కువ శాతం పురుషుల్లో ఉన్నాయి. నోటిక్యాన్సర్స్ 15.6 శాతం, శ్వాసకోస క్యాన్సర్ 8.5 శాతం కేసులు ఉన్నాయి. ఇక మహిళల్లో రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉన్నాయి.
- ఉత్తర ప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో ఉన్న హిందూ దేవతా విగ్రహాలకు పూజలు 31 ఏళ్ల తర్వాత పునఃప్రారంభమయ్యాయి.
- గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచింది.
- దేశంలో మొత్తం 718 మంచు చిరుతలు ఉన్నట్లు 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' తొలిసారి నిర్వహించిన శాస్త్రీయ గణనలో తేలిందని కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ తెలిపింది.
- దేశంలోని 41 శాతం మంది జనాభా వంటకు ఇంధనంగా ఇప్పటికీ కట్టెలు, ఆవు పేడ వంటి ఇతర బయోమాస్ పదార్థాలను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది.
- తమిళనాట ప్రముఖ యువ హీరో విజయ్.. తమిళగ వెట్రి కళగం (తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.
- వాహనాల నంబరు ప్లేట్లకు సంబంధించి తెలంగాణ స్టేట్ (టీఎస్)గా ఉన్న పేరును తెలంగాణ (టీజీ)గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- ఇండో-పసిఫిక్ రీజియన్‌లో భారతదేశం తిరుగులేని శక్తిగా నిలవడానికి సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంధాయక్' ఉపయోగపడుతుందని రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కోల్‌కతాలో తయారుచేసిన ఈ నౌకను విశాఖపట్నం నేవల్ డాక్ యార్డులో 'సంధాయక్' అంటే ప్రత్యేక పరిశోధక శక్తి అని అర్థం. పోర్టులు, హార్బర్లు, తీరప్రాంతాలు, లోతైన సముద్రాల గుండా నౌకలు ప్రయాణిం చడానికి అనువైన, సురక్షితమైన మార్గాలను సూచిం చడం దీని విధి. సముద్రం కిందన ఉండే కొత్త అంశాలను హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా వెలుగులోకి తీసుకువస్తుంది. నౌకలు ప్రయాణించే మార్గంలో ఎక్కడైనా అడ్డంకులు ఉన్నట్టయితే అప్రమత్తం చేస్తుంది. శనివారం ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు
- ఇంగ్లండ్‌తో విశాఖపట్నంలో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీ చేశాడు. చిన్నవయసు లోనే డబుల్ సెంచరీ (22 ఏండ్లకే) బాదిన మూడో భారతక్రికెటర్‌గా యశస్వీ రికార్డు సృష్టించాడు.
- అండర్-19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా విశ్వ విజేతలుగా నిలిచింది.
- వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లు (యూసీసీ) కు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో యూసీసీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది.




- భారత్‌లో టీబీ.. కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. 2015 కేసుల సంఖ్య మిలియన్ వరకు ఉండగా.. 2023 నాటికి 0.26 మిలియన్లకు తగ్గింది.
- 'భారత్ రైస్' బ్రాండ్ పేరుతో బియ్యం అమ్మకాల్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. సబ్సిడీ రేటులో కిలో రూ.29 ధరకు ఈ బియ్యం విక్రయిస్తారు.
- మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఒక ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధ్వంసం చేసి, దానిపై మసీదు నిర్మించాడని 1920 నాటి బ్రిటిష్ ప్రభుత్వ గెజిట్ రికార్డులు చెబుతున్నాయని ఆగ్రా పురావస్తు శాఖ ఒక ఆర్టీఐ సమాధానంలో వెల్లడించింది. అయితే ఏఎస్ఐ తన సమాధానంలో 'శ్రీకృష్ణ జన్మభూమి' అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు
- టైఫాయిడ్ జ్వరంపై హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ తయారుచేసిన టైఫాయిడ్ కంజుగేట్ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తున్నదని నిర్ధారించారు.
- జార్కండ్ అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో సీఎం చంపయీ సోరేన్ నేతృత్వంలోని జేఎంఎం కూటమి ప్రభుత్వం నెగ్గింది.
- ఐఐటీ, కాన్పూర్ దేశంలోనే మొట్టమొదటి హైపర్‌వెలాసిటీ ఎక్స్‌పాన్షన్ టన్నెల్ టెస్ట్ ఫెసిలిటీని నిర్మించి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష విజయంతో అధునాతన హైపర్‌సానిక్ టెస్టింగ్ సామర్థ్యం కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. ఎస్2 అని పిలిచే ఈ సదుపాయానికి జిగర్తాండ అనే మారుపేరు కూడా ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రంలోని అధికార బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో దాదాపు రూ.1,300 కోట్ల విరాళాలు వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అధిక విరాళాలు పొందిన పార్టీగా బీజెపీ నిలిచింది.
- 2070 నాటికి భారత్ నెట్ జీరో ఎమిషన్ (కర్బన ఉద్గారాలు) స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నదని నిర్మలాసీతారామన్ తెలిపారు.
- మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో ప్రపంచంలోనే అతిచిన్నదైన అడవిపిల్లి సంచరిస్తున్నదని గుర్తించారు.
- భారత న్యాయవ్యవస్థలో భీష్మ పితామహుడిగా పేరు గడించిన ప్రముఖ న్యాయవాది ఫాలీ ఎస్ నారీమన్ (95) కన్నుమూశారు.
- జమ్ములో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింకుపై నిర్మించిన దేశంలోనే అత్యంత పొడవైన రైలు సొరంగాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.
- జైన మతానికి చెందిన ప్రఖ్యాత ధర్మకర్త జైన మత 108వ గురువు, నగ్న ముని ఆచార్య విద్యాసాగర్ జీ మహరాజ్ తుదిశ్వాస విడిచారు.
- మహారాష్ట్ర మాజీ సీఎం మనోహర్ జోషి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. 1995 నుంచి 1999 వరకు మహారాష్ట్ర సీఎంగా, 2002 నుంచి 2004 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పని చేశారు.
- దేవాలయాలపై పన్ను విధించే బిల్లును కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. దీని ప్రకారం రూ. కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలు తమ ఆదాయంలో పది శాతం ప్రభుత్వానికి చెల్లించాలి.
- మైతీ వర్గీయులను ఎస్టీల జాబితాలో చేరుస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వును మణిపూర్ హైకోర్టు రద్దు చేసింది.
- ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లను కేంద్రం ఇటీవల రద్దు చేసింది. వాటి స్థానంలో కూడా కొత్త బిల్లులను రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ది భారతీయ న్యాయ సంహిత 2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఆ మూడు బిల్లులో పార్లమెంట్‌లో పాసయ్యాయి. జూలై ఒకటో తేదీ నుంచి ఆ కొత్త న్యాయ చట్టాలు అమలవుతాయి.
- శరద్ పవార్ తన వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తుగా 'బూర ఊదుతున్న మనిషి'ని ఎంచుకున్నారు. శరద్ చంద్ర పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని ఆయన సోదరుడి కుమా రుడు అజిత్‌పవార్ చీల్చాడు. న్యాయస్థానం చివరకు అజిత్ పవార్ వర్గానిదే అసలైన ఎన్సీపీగా నిర్ధారిం చింది. దాంతో ఎన్సీపీ పాత గుర్తు అయిన గోడ గడియారం అజిత్ పవార్ వర్గానికి సొంతమైంది.
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారకలో అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు' ను ప్రారంభించారు. ద్వారకాధీశ్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. నీట మునిగిన పౌరాణిక ప్రాశస్త్య నగరం ద్వారకను సందర్శించారు.
- తెలంగాణలో మేడారం మహాజాతర చరిత్రలో సరికొత్త రికార్డ్ నెలకొంది. నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారని అధికారికంగా ప్రకటించింది ప్రభుత్వం.

# నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు

**కమిషనర్ కీర్తి చేకూరి వెల్లడి**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు లెక్కింపు చేపట్టాలని తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్ మీటింగ్ హాల్లో జూన్4న జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు మాస్టర్ ట్రైనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ & కమిషనర్ మాట్లాడుతూ, జూన్ 4న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో



సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుందని, ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధించి 14టేబుల్స్ ఈవిఎం లకు, 4 టేబుల్స్ పోస్టల్ బ్యాలెట్ కి, 1 టేబుల్ ఈటిపిబిఎస్ లెక్కింపుకు ఏర్పాటు చేశామని, మొత్తం 19 రౌండ్లలో లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే పోటీ చేసిన అభ్యర్థులకు, ఏజంట్లకు గుర్తింపు కార్డ్ లు అందించామని తెలిపారు. ఓట్ల లెక్కింపులో తొలుతగా పోస్టల్ బ్యాలెట్స్, సర్వీస్ ఓట్లు లెక్కిం చడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటలకు ఈవిఎంల లెక్కింపు జరుగుతుందన్నారు. లెక్కింపు విధులు కేటాయించబడిన వారు తప్పనిసరిగా గుర్తింపు కార్డ్ ధరించి నిర్దేశిత సమయానికి రిపోర్ట్ చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఏఈఆర్ఓ టి.వేణుగోపాల్, మేనేజర్ ఎస్.ఎన్. ప్రసాద్, ఓట్ల లెక్కింపు సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ.. ఎలా ఉంటుందంటే!

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఎన్నికల నిర్వహణ అనేది సవాళ్లతో కూడుకున్న ప్రక్రియ. కట్టుదిట్టమైన భద్రత, అధికారుల సమన్వయంతో ఎంత పకడ్బందీగా నిర్వహిస్తారో.. కౌంటింగ్ ప్రక్రియకూ అంతే జాగ్రత్తలు తీసుకుంటారు. ముఖ్యంగా లెక్కింపు కోసం ఈసీ నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఆ ప్రక్రియను ఓసారి పరిశీలిస్తే. ఎన్నికల నిర్వహణ నిబంధనలు 1961లోని 'రూల్ 54ఏ' ప్రకారం.. పోస్టల్ బ్యాలెట్ పేపర్లను తొలుత లెక్కిస్తారు. రిటర్నింగ్ ఆఫీసర్ టేబుల్ వద్ద వీటిని మొదలు పెడతారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు మొదలైన అరగంట తర్వాతే ఈవీఎంలలోని ఓట్లను లెక్కింపు ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ పేపర్లు లేకుంటే నిర్దేశించిన సమయానికే ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు మొదలుపెట్టాలి. కౌంటింగ్‌కు ఫారం 17సీతోపాటు ఈవీఎంలలోని కంట్రోల్ యూనిట్ (సీయూ) మాత్రమే అవసరం. సీయూల నుంచి ఫలితాన్ని నిర్ధారించే



ముందు.. పేపర్ సీల్ చెదిరిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. అనంతరం మొత్తం పోలైన ఓట్లను.. ఫారం 17సీలో పేర్కొన్న సంఖ్యతో సరిపోవాలి. లెక్కింపు తర్వాత ఆ ఫలితాన్ని తొలుత కౌంటింగ్ సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలి. ప్రతి కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థి వారీగా వచ్చిన ఫలితాన్ని ఫారం 17సీలోని పార్టు-2లో నమోదు చేయాలి. కంట్రోల్ యూనిట్‌లోని డిస్‌ప్లే ప్యానెల్‌పై ఒకవేళ ఫలితం కనిపించకుంటే.. అన్ని సీయూల లెక్కింపు పూర్తైన తర్వాత, ఆయా వీవీప్యాట్‌లలోని స్లిప్పులను లెక్కించాలి. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు చెందిన ఫారం 17సీని. తుది ఫలితాన్ని కంపైల్ చేస్తున్న అధికారికి పంపించాలి. ఆయన వాటిని ఫారం 20లో పొందుపరుస్తారు. కంట్రోల్ యూనిట్‌లలో ఓట్ల లెక్కింపు పూర్తైన తర్వాతే వీవీప్యాట్ స్లిప్పుల కౌంటింగ్ మొదలుపెట్టాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం/లోక్‌సభ పరిధిలోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఐదు పోలింగ్ స్టేషన్లను ర్యాండమ్‌గా ఎంపిక చేసుకొని.. వాటిలోని ఒక్కో వీవీప్యాట్‌లోని స్లిప్పులను లెక్కించాల్సి ఉంటుంది. తిరస్కరణకు గురైన పోస్టల్ బ్యాలెట్ల సంఖ్య కంటే గెలుపు మార్జిన్ తక్కువగా ఉన్నట్లయితే.. అటువంటి సమయంలో రిజెక్టయిన పోస్టల్ బ్యాలెట్‌లను మరోసారి తప్పనిసరిగా పున పరిశీలించాలి. ఆ తర్వాతే తుది ఫలితం వెల్లడించాలి. ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు వచ్చినట్లయితే.. డ్రా తీసి ఫలితం ప్రకటిస్తారు.

# ఎన్టీఆర్ ఫౌండేషన్‌కి రూ.2కోట్ల విరాళం

**చంద్రబాబు చెక్కు అందజేసిన మన్నవ**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా రూ.2 కోట్ల చెక్కుని తెదేపా నాయకుడు మన్నవ మోహన కృష్ణ సోమవారం అందజేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ అనుబంధ విభాగమైన అమెరికా ఎన్టీఆర్ ఫౌండేషన్ కి నాట్స్ మాజీ అధ్యక్షుడు(యూఎస్ఏ), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ రూ.2 కోట్ల చెక్కును విరాళంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కి ఉండవల్లి నివాసంలో అందచేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తోంది. ఎన్టీఆర్ ట్రస్ట్ ఎంతో మంది పేద విద్యార్థులను చదివిస్తోంది, ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు ద్వారా వేలాదిమందికి రక్తదానం చేస్తోంది, ఎన్టీఆర్ సుజల పథకంతో త్రాగు నీరు లేని ఎన్నో గ్రామాలకు త్రాగు నీరు అందిస్తుంది. ఉచిత మెడికల్ క్యాంప్ ల నిర్వహణ ఇలా పేదవారికీ అనేక సేవలు అందిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్‌కి 2కోట్ల రూపాయలను విరాళంగా అందించటం చాలా సంతోషంగా ఉందన్నారు. మన్నవ మోహన కృష్ణ అమెరికాలో వున్న తెలుగు వారు కూడా అమెరికా ఎన్టీఆర్ ఫౌండేషన్ కి సహాయసహకారాలు అందిస్తే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మనం ఎంతో మంది పేదవారికి సహాయం చేసిన వాళ్ళం అవుతామని మన్నవ అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఎన్నారై అధ్యక్షుడు వేమూరి రవి ఎన్టీఆర్ ఫౌండేషన్(యు ఎస్ ఏ) బోర్డు చైర్మన్ గొట్టిపాటి శ్రీధర్ పాల్గొన్నారు. అమెరికా ఎన్టీఆర్ ఫౌండేషన్ కి మన్నవ మోహన కృష్ణ 2 కోట్ల రూపాయల చెక్కును అందచేసినందుకు నారా చంద్రబాబు నాయుడు మన్నవ మోహన కృష్ణ ని అభినందించారు.

## నేడు మద్యం దుకాణాల మూసివేత

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

రాష్ట్రంలో ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఈ నెల 4న మద్యం దుకాణాలు మూసివేయాలని ఎన్నికల సంఘం ఎక్సైజ్ శాఖను ఆదేశించింది. ఆ రోజు 'డ్రైడే'గా పరిగణించాలని పేర్కొంది. అయితే స్థానిక పరిస్థితులు, శాంతిభద్రతల రీత్యా పలు జిల్లాల్లో 3,4,5 తేదీల్లో మద్యం దుకాణాలు మూసివేతకు అక్కడి కలెక్టర్లు ఆదేశాలిచ్చారు.

## బియ్యం ధరలకు రెక్కలు

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి బియ్యం ధరల పెరగడంతో పేద మధ్య తరగతి ప్రజల ఆందోళన చెందుతున్నారు బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి పేద మధ్యతరగతి ఆపై వర్గాల సన్న బియ్యం పై ఆసక్తి చూపడంతో రకరకాల పేర్లతో వ్యాపారులు బియ్యం ధరలను పెంచుతున్నారు సామాన్యులు చిరుద్యోగులు వివిధ రకాల వృత్తులపై ఆధారపడ్డ వారు పెరుగుతున్న బియ్యం ధరలను తట్టుకోలేకపోతున్నారు గతంలో సన్న రకం బియ్యం వెరైటీని బట్టి 25 కేజీల బస్తా 1150 నుండి 1300 రూపాయలు అమ్మేవి. ఇప్పుడు ఆధార 1400 నుండి 1800 రూపాయల వరకు పెరిగాయి గత ఆరు నెలల్లో 250 నుండి 500 రూపాయలు పెరిగాయి వ్యాపారులు విచ్చలవిడిగా బియ్యం ధరలు పెంచుతుంటే పౌరసరఫరాల శాఖ అధికారులు నియంత్రించలేక పోతున్నారు. కేజీ 45 నుండి 60 రూపాయలు అమ్ముతున్నారు సన్న రకం హెచ్ఎంటి, స్టీమ్, గణేష్, బాలాజీ, రకరకాల పేర్లతో బియ్యంను అమ్ముతున్నారు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి అవుతున్నాయంటూ రేట్లు పెంచుతున్నారు కొంతమంది లైసెన్స్ లేకుండానే బియ్యం అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి పల్నాడు జిల్లా నుండి ఇతర జిల్లాలకు బియ్యం రవాణా చేస్తుంటే ఇక్కడ బియ్యం సంచలపై వివిధ రకాల బ్రాండ్ల పేర్ల చూపించి సూపర్ ఫైన్ రకమంటూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడ్డు అదుపు లేకుండా బియ్యం ధరలు పెరుగుతుండడంతో పేద మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు బియ్యం ధరలను వ్యాపారులు తమ ఇష్టం వచ్చినట్లు అమ్ముతున్న సంబంధిత అధికారులు తనకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు గతంలో రైతులు తాము పండించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి వినియోగించుకునేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని పూర్తిగా అమ్మేసి సన్నబియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు దీంతో మార్కెట్లో బియ్యానికి డిమాండ్ పెరిగింది ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం బహిరంగ మార్కెట్లోకి చేరుకుంటుంది వినియోగదారులు ఉచిత బియ్యాన్ని 10 రూపాయల వరకు అమ్ముకుంటున్నారు సన్న బియ్యం మధ్య రకం బియ్యానికి మార్కెట్లో ధరల పెరిగిపోతున్నాయి బియ్యం ధరలను తగ్గించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నేడు ఓట్ల లెక్కింపు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. గతంలో రౌడీషీట్ ఉన్న వ్యక్తులను సంబంధిత మండలాల్లోని పోలీస్ స్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వటంతో పాటు వారంతా జాగ్రత్తగా మెలగాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల వద్దకు వచ్చే ఏజెంట్లు జాగ్రత్తగా ఉండాలని, కౌంటింగ్ నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలిగించకూడదని హెచ్చరించారు. ఉదయం 8 గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్ లను లెక్కిస్తారు. తరువాత ఈవీఎంలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు. నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్లను దృష్టిలో పెట్టుకొని రౌండ్ల వారీగా టేబుల్స్ ను ఏర్పాటు చేశారు. ఫలితాలను కూడా రౌండ్ల వారిగా ప్రకటించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేశారు. కౌంటింగ్ సందర్భంగా ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, దీంతోపాటు పోటీలో ఉన్న అభ్యర్థులు రెచ్చగొట్టే ధోరణిగా వ్యవహరించరాదని జిల్లా కలెక్టర్లతో పాటు, పోలీస్ ఉన్నతాధికారులు సూచించారు. కౌంటింగ్ సిబ్బంది కూడా ఓట్ల లెక్కింపులో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు ఆదేశించారు.

## కందిపప్పు కోత

(మొదటి పేజీ తరువాయి)

నిలిపివేసిందన్న విమర్శలున్నాయి. బహిరంగ మార్కెట్లో కిలో గోధుమ పిండి ధర రూ.45 నుంచి రూ.50 వరకు ఉంది ప్రభుత్వం రాయితీపై కిలో రూ.16 కు అందిస్తోంది. దీంతో కార్డుదారులు గోధుమ పిండి తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. గోధుమ పిండి సరఫరాను నిలిపివేసింది. కందిపప్పుతో పాటు నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో పేదలపై ఆర్థిక భారం పడుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కందిపప్పు పంపిణీని ప్రభుత్వం దాదాపుగా నిలిపి వేసినట్లుగా చెబుతున్నారు. పల్నాడు జిల్లాలో 6,45,310 తెల్లకార్డులు ఉన్నాయి. ఒక్కొక్క కార్డుదారుడికి కిలో కందిపప్పు అందజేయాలి. మేలో ఎన్నికలు ఉండటంతో 48.21 శాతం కార్డుదారులకు 2,85,104 ప్యాకెట్ల కందిపప్పును పంపిణీ చేశారు. ఎన్నికలు పూర్తవడంతో జూన్‌లో కార్డుదారులకు మొండిచేయి చూపనుంది. గో?ధుమ పిండి గత నెలలో 10.87 శాతం కార్డులకు పంపిణీ చేశారు. ఈ నెలలో 1.17 శాతం కార్డులకు సరఫరా చేయనున్నారు. బాపట్ల జిల్లాలో 4,86,029 తెల్లకార్డులు ఉన్నాయి. ఈనెలలో 0.03 శాతం కార్డుదారులకు మాత్రమే కందిపప్పు సరఫరా చేశారు. గోధుమ పిండి గత నెలలో 12.85 శాతం కార్డులకు ఈ నెలలో 1.12 శాతం కార్డులకు సరఫరా చేశారు గుంటూరు జిల్లాలో 5,99,511 తెల్లకార్డులు ఉన్నాయి. మే నెలలో 16,634 ప్యాకెట్ల కందిపప్పు పంపిణీ చేశారు. గోధుమ పిండి గత నెలలో 9.73 శాతం కార్డులకు పంపిణీ చేయగా ఈ నెలలో 1.52 శాతం కార్డులకు పంపిణీ చేయనున్నారు.

# పిన్నెల్లికి సుప్రీం షాక్.!

## కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లొద్దని ఆంక్షలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



వైకాపాకు చెందిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. ఆయనపై ఆంక్షలు విధించింది. ఓట్ల లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రంలోకి పిన్నెల్లి వెళ్లొద్దని ఆదేశించింది. పాల్వాయిగేటు తెదేపా పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఇటీవల దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ జరిపింది. అనంతరం సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 6 వరకు పిన్నెల్లిని అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఇచ్చిన వెసులుబాటు ఎత్తివేయాలని శేషగిరిరావు పిటిషన్లలో పేర్కొన్నారు. ఈవీఎం ధ్వంసంతో పాటు హత్యాయత్నం చేశారని.. తనకు ప్రాణహాని ఉందని తెలిపారు. కౌంటింగ్ రోజు కూడా ఆయన హింసకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు.

**చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిటిషన్ కొట్టివేత**

మరోవైపు చంద్రగిరి వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చంద్రగిరి నియోజకవర్గంలో ఫారం 17ఏ, ఇతర డాక్యుమెంట్ల విషయాన్ని మరోసారి పరిశీలించాలని.. నాలుగు కేంద్రాల్లో రీపోలింగ్ జరపాలని ఆయన పిటిషన్ వేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిలో జోక్యం చేసుకునేందుకు కారణాలేమీ కనిపించట్లేదని పేర్కొంది. పోలింగ్ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో నాలుగు పోలింగ్ బూత్‌లో అక్రమాలు జరిగాయని మోహిత్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు.

# కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో ఓట్ల లెక్కింపు విధులు కేటాయించిన ఉద్యోగులకు నిర్వహిస్తున్న రెండవ విడత శిక్షణను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు నియోజకవర్గ కౌంటింగ్ పరిశీలకులు ఎస్ పి కార్తీకా, మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాద్ తో కలసి పరిశీలించారు. డైక్ మెన్ ఆడిటోరియంలోని బాలమోహన్ దాస్ సెమినార్ హాలులో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విధులు కేటాయించిన ఉద్యోగులకు ఇస్తున్న హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు గుంటూరు రెవెన్యూ డివిజన్ శ్రీకర్, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) స్వాతి, ఐటీ నోడల్ అధికారి రఘు పాల్గొన్నారు.

## పెమ్మసానికి తాడిశెట్టి శుభాకాంక్షలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** విదేశీ పర్యటనను ముగించుకుని వచ్చిన గుంటూరు ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాడిశెట్టి మురళీమోహన్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి ముందస్తుగా విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు ఎంపీ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో ఎంపీ మరియు ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకోసం నిస్వార్థంగా శ్రమించిన తాడిశెట్టి మురళీని ఈ సందర్భంగా పెమ్మసాని అభినందనలు తెలిపారు.

# ఓట్ల లెక్కింపులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## గుంటూరు పశ్చిమ రిటర్నింగ్ అధికారి. రాజ్యలక్ష్మి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు పై అధికారులు, సిబ్బని అప్రమత్తంగా ఉండాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ కె. రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కామర్స్ హాల్ మీటింగ్ హాల్ నందు జూన్ 4న జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు విధులు కేటాయి ంచబడిన సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు మాస్టర్ ట్రైనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ & అదనపు కమిషనర్ మాట్లాడుతూ, జూన్ 4న



ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగు తుందని, ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి ఈవిఎంల లెక్కిమపునకు 14 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్ అన్ ఓట్ల లెక్కింపునకు 5 టేబుల్స్ ఏర్పాటు చేశామని, మొత్తం 21 రౌండ్లలో లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే పోటీ చేసిన అభ్యర్ధులకు, ఏజంట్లకు గుర్తింపు కార్డ్ లు అందించామని తెలిపారు. ఓట్ల లెక్కింపులో తొలుతగా పోస్టల్ బ్యాలెట్స్, సర్వీస్ ఓట్లు లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటలకు ఈవిఎంల లెక్కింపు జరుగుతుందన్నారు. లెక్కింపు విధులు కేటాయించబడిన వారు తప్పనిసరిగా గుర్తింపు కార్డ్ ధరించి నిర్దేశిత సమయానికి రిపోర్ట్ చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఈఆర్ఓలు సీనారెడ్డి, సి.హెచ్ శ్రీనివాసరావు, ఓట్ల లెక్కింపు సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పకడ్బందీగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో డైక్ మెన్ ఆడిటోరియం బాలమోహన్ దాస్ హాలులో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటరులో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి వివరిస్తూ జిల్లాలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం మరియు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కౌంటింగ్ హాల్స్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ కు నియమించిన 1047 మంది ఉద్యోగులకు మొదటి విడత, రెండవ విడత హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కూడ ఇప్పటికే అందించటం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రతి కౌంటింగ్ టేబుల్ కు మరియు ఆర్వో టేబుల్ కు ఒక కౌంటింగ్ ఏజెంట్ ను నియమించుకోవచ్చని, ఇప్పటికే అభ్యర్థులు ఏజెంట్లను నియమించుకున్నారని వారికి గుర్తింపు కార్డులు జారీ చేయటం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ఏర్పాట్లు, ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శకాలపై పోటీలో ఉన్న అభ్యర్థులకు ఇప్పటికే వివరించటం జరిగిందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపుకు 14 టేబుళ్ళు, సంబంధిత నియోజకవర్గం పార్లమెంట్ నియోజకవర్గ ఓట్లు లెక్కింపుకు 14 టేబుళ్ళు వేర్వేరుగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ప్రత్యేకంగా 14 టేబుళ్ళు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మంగళవారం ఉదయం 8.00 గంటలకు మొదటి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు పార్లమెంట్ నియోజకవర్గం తో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రారంభం అవుతుందని, ఉదయం 8.30 గంటల నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గంకు 18 రౌండ్లు మాత్రమే ఉండటంతో మొదట తాడికొండ నియోజకవర్గం ఫలితాలు మధ్యాహ్నం రెండు గంటలకు వెలుబడే అవకాశం ఉందని, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి 22, గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి, ప్రత్తిపాడు నియోజకవర్గానికి 21, తెనాలి నియోజవర్గంకు 20, పొన్నూరు, గుంటూరు ఈస్ట్ నియోజకవర్గంకు 19 రౌండ్లు ఓట్లు లెక్కింపు ఉంటుందని, వీటి ఫలితాలు సాయంత్రం 4.00 నుంచి 5 గంటలలోపు వెల్లడించే అవకాశం ఉందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు మధ్యహ్నం 1.00 గంటలకు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు సాయంత్రం 5.00 గంటలు వెల్లండించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు. మంగళగిరి కౌంటింగ్ ప్రక్రియ సత్వరమే సజావుగా కొనసాగేలా కౌంటింగ్ సిబ్బందికి మరియు పర్యవేక్షణ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. భద్రతకు సంబంధించి కౌంటింగ్ సెంటరు వద్ద మొదటి లెవల్ లో సీఆర్పీఎఫ్, రెండవ లెవల్ లో ఏఆర్, మూడవ లెవల్ లో స్థానిక పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. జాతీయ రహదారి నుంచి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వచ్చే రహదారుల ప్రారంభం నుంచే పూర్తి స్థాయిలో తనిఖీ చేసి అనుమతించటం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, పరిసరప్రాంతాలు పూర్తి స్థాయిలో సీసీటీవీ కెమరాలతో నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. జిల్లాలో సోమవారం సాయంత్రం 6.00 గంటల నుంచి మద్యం అమ్మకాలు నిలిపివేయటం జరుగుతుందని, 144 సెక్షను అమలు జరుగుతుందన్నారు. అనివార్య సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

# గ్రూప్ అడ్మిన్ లదే బాధ్యత : ఎస్పీ

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్టు చేస్తే గ్రూప్ అడ్మిన్స్ వారే పూర్తి భాధ్యత వహించాలని జిల్లా యస్.పి. తుషార్ డూడి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో ఎగ్జిట్ పోల్స్ తరువాత ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదు అన్నారు. ఎవరైనా అటువంటి సందేశాలు, ఫోటోలు పంపిన యెడల గ్రూప్ అడ్మిన్స్ దే పూర్తి భాధ్యత వహించాలని సూచించారు. అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని చెప్పారు. గ్రూప్ అడ్మిన్ లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. గుంటూరు జిల్లాలో 144 సెక్షన్ మరియు 30 పోలీసు చట్టం అమలులో ఉన్న కారణంగా ప్రజలు గుంపులు గుంపులుగా వుండరాదని... అలా గుమికూడి ఉన్న ఎడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



# విత్తనాల సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి

- మండలాల వారీగా విత్తనాల సరఫరాపై నిరంతం పర్యవేక్షించాలి
- నాణ్యతోతో కూడిన మేలైన విత్తనాలు రైతులకు అందించండి
- రైతులకు అవసరమైన వివిధ రకాల విత్తనాలు ఆర్బికెల్లో అందుబాటులో ఉంచండి
- ఖరీఫ్ 2024 సబ్సిడి,సబ్సిడీయేతర విత్తనాలు పంపిణీపై సిఎస్ సమీక్ష

తుళ్లూరు, మేజర్‌న్యూస్

జూన్:రాష్ట్రంలో రైతులకు ఖరీఫ్ పంటకు సంబంధించి వివిధ రకాల విత్తనాల పంపిణీకి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవ హర్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఖరీఫ్ 2024 సబ్సిడీ,సబ్సిడీయేతర విత్తనాల సరఫరాపై వ్యవసాయశాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ పంట సాగుకు రైతులు సన్నద్ధమవుతున్ననేపధ్యంలో రైతులకు అవసరమైన వరి,వేరుశెనగ, ప్రత్తి తదితర రకాల విత్తనాలను సకాలంలో అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు అవసరమైన వివిధ విత్తనాలను రైతు భరోసా కేంద్రాల్లో సకాలంలో అందుబాటులో ఉంచాలని చెప్పారు.విత్తనాల సరఫరా పరిస్థితులను వ్యవసాయశాఖ అధికారులు మండలాల వారీగా నిరంతరం పర్య వేక్షించాలని సిఎస్ డా.జవహర్ రెడ్డి వ్యవసాయశాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఎక్కడైనా నకిలీ లేదా మొలకెత్తని విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తున్నట్టు లేదా చేసినట్టు ఫిర్యాదులు వస్తే సకాలంలో స్పందించి అందుకు బాధ్యులైన సరఫరా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి ఆదేశించారు.విత్తనాల పంపిణీపై వ్యవసాయశాఖ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సిఎస్ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది మాట్లాడుతూ ఖరీఫ్ 2024 సీజన్ ప్రారంభం కానున్నందున రైతులకు అవసరమైన వివిధ సబ్సిడీ విత్తనాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచేందుకు తగిన చర్యలు తీసుకున్నట్టు వివరించారు.వరి విత్తనాలకు సంబంధించి 2లక్షల 24వేల 154 క్వింటాళ్ళు అవసరం ఉండగా దానికి మించి అనగా 2లక్షల 35వేల క్వింటాళ్ళు అందుబాటులో ఉండగా ఇప్పటికే 67వేల 617 క్వింటాళ్ళ విత్తనాలను రైతు భరోసా కేంద్రాలు,తదితర చోట్ల సిద్ధం చేసి జూన్ 1నుండి పంపిణీకి చర్యలు తీసుకున్నట్టు వివరించారు.అలాగే వేరుశెనగకు సంబంధించి 2లక్షల 99వేల 145 క్వింటాళ్ళు అవసరం ఉండగా అవసరానికి మించి 3లక్షల 5వేల క్వింటాళ్ళు అందుబాటులో ఉండగా 2లక్షల క్వింటాళ్ళను పంపిణీకి సిద్ధం చేయగా ఇప్పటికే లక్షా 4వేల 200 క్వింటాళ్ళ వేరుగశెనగ విత్తనాలను రైతులకు 40శాతం సబ్సిడీపై పంపిణీ కూడా పూర్తి చేసినట్టు స్పెషల్ సిఎస్ ద్వివేది వివరించారు. అదే విధంగా ప్రత్తిపంట సాగుకు సంబంధించి రాష్ట్రంలో 5 లక్షల 77వేల హెక్టార్ల సాధారణ విస్తీర్ణం ఉండగా 5లక్షల 21వేల హెక్టార్లలో ప్రత్తి సాగు చేస్తారని అంచనా వేయగా అందుకుగాను 26 లక్షల 6 వేల 260 ప్యాకెట్ల ప్రత్తి విత్తనాలు అవసరం ఉందని స్పెషల్ సిఎస్ గోపాలకృష్ణ ద్వివేది పేర్కొన్నారు.కాగా ఇప్పటికే యుఎస్ అగ్రిసీడ్స్,తులసి,నూజివీడు,వేద, కావేరి,రాసి,కోహినూర్ తదితర ప్రముఖ కంపెనీలకు చెందిన 13 లక్షల 69 వేల 428 ప్లాకెట్లు, ఇతర రకాలకు చెందిన 4లక్షల 58వేల 300 ప్యాకెట్లు కలిపి మొత్తం 18లక్షల 27వేల 728 ప్యాకెట్ల ప్రత్తి విత్తనాలను అందుబాటులో ఉంచినట్టు వివరించారు.అంతేగాక సబ్సిడీ యేతర విత్తనులను కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విక్రయించేందుకు అందుబాటులో ఉంచుతు న్నట్టు ద్వివేది చెప్పారు. రైతులకు అవసరమైన నూరు శాతం నాణ్యతో కూడిన వివిధ రకాల విత్తనాలను అవసరమైన మేరకు సకాలంలో అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు స్పెషల్ సిఎస్ గోపాలకృష్ణ ద్వివేది పేర్కొన్నారు. 40 ప్రముఖ విత్తన కంపెనీలతో ఎంఒయు కుదుర్చుకుని సకాలంలో అవసరమైన విత్తనాలు సరఫరా చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు.అదే విధంగా ఎక్కడైనా నకిలీ లేదా మొలకెత్తని విత్తనాలను రైతులకు అమ్మినట్టు తెలిస్తే అలాంట వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వ్యవసాయశాఖ గ్రామ స్థాయి వరకూ పటిష్ట నిఘాపెట్టి నిరంతరం మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. గత ఏడాది ఇలాంటి ఫిర్యాదులకు సంబంధించి 6 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదిచెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండి శివ ప్రసాద్,జెడి విడివి కృపాదాస్, మేనేజర్ జలంధర్ పాల్గొన్నారు.

## భగవంతుని చేష్టలే లీలలు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్

భగవంతుడు చేయు చేష్టలు ఆయన లీలలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మల్లాది కైలాసనాథ్ అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేం కటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమ య్య కళావేదికపై సోమవారం శ్రీమద్భా గవతంలోని దశమస్కంధంలోని శ్రీకృష్ణలీలలపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్. మస్తాన య్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వర రావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మల్లాది కైలాసనాథ్ ప్రవచిస్తూ సామాన్య మానవునికి ఎదురయ్యే కష్టాలకు కొన్ని వేల రెట్ల కష్టాలు శ్రీకృష్ణుని జీవితములు ఎదురయి నవన్నారు. అనేకమ ంది రాక్షసులు శ్రీకృష్ణుని సంహరిం చటానికి వచ్చారన్నారు. శ్రీకృష్ణుడు వారందరికి ముక్తిని ప్రసాదించారన్నారు. తన లీలల ద్వారా పాడి, పంట, పశుపోషణము, పల్లె జీవనము మొదల గు వాటి ప్రాముఖ్యతను, ఆవశ్యకతను లోక మునకు చాటి చెప్పాడన్నారు.

## నేడు,రేపు పూర్తిగా బంద్ పాటించాలి- డిఎస్పీ

సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: నేడు ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అల్లర్లు ఘర్షణలు చెలరేగకుండా ఉండేందుకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని వ్యాపార దుకాణాలు, సంస్థలు నేడు రేపు పూర్తిగా బంద్ పాటించాలని ఎస్పి మల్లిక ఆదేశాలు ఇచ్చారని డి.ఎస్.పి గురునాథ బాబు చెప్పారు. ఇప్పటికే 144 సెక్షన్ అమల్లో ఉందని వ్యాపార దుకాణాలు మూసివేయాలని చెప్పిన కొందరు నిబంధనలు పాటించటం లేదని తెలిసిందన్నారు నేడు రేపు నిబంధనలను పాటించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు ఎవరు కూడా రోడ్లపై గుంపులుగా నిలబడరాదని, సమావేశాలు నిర్వహించరాదని చెప్పారు. సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు భద్రతలకు భంగం వాటి ల్లకుండా ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## వైసీపీ నేత ఆకురాతికి మాతృవియోగం



మంగళగిరి టౌన్, మేజర్‌న్యూస్: మం గళగిరి పట్టణ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షు లు ఆకురాతి రాజేష్ మాతృ మూర్తి ఆకురాతి బేబీ సరోజినీ ఆది వారం సాయంత్రం కొలను కొండ బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయ పడటంతో తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందారు. కొలనుకొండ ఇస్కాన్ టెంపుల్ కు వెళ్తుండగా కొలనుకొండ బైపాస్ రోడ్డు దాటుతున్న ఐదు మంది మహిళలలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, బేబీ సరోజినీ మణిపాల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి మరణించారు.

## దాడికి పాల్పడిన భార్య భర్త పై కేసు నమోదు

గుంటూరు క్రైం, మేజర్‌న్యూస్: వరుసకు పిన్ని అయిన నేత్రావతి పై భార్యతో కలిసి ప్రవంత్ కుమార్ దాడి చేసిన సంఘటన నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి లక్ష్మీ నగర్ లో సోమవారం చోటుచేసుకుంది.ప్రవంత్ కుమార్ తల్లి చనిపోవడంతో తండ్రి మోహన్ రావు.. నేత్రావతి రెండో వివాహం చేసుకున్నాడు. వరసకు అత్త అయిన నేత్రావతి తన భార్యను వేధింపులకు గురి చేస్తుందని... అందువల్ల ఆమెపై దాడి చేసినట్లు ప్రవంత్ కుమార్ పోలీసులకు తెలిపినారు. ఆస్తి వివాదం కారణంగా తలపై ప్రవంత్ కుమార్, అతని భార్య దాడి చేసినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు తో కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వేసవిలో గ్రంథాలయ శిక్షణ తరగతులు



ఈపూరు, మేజర్‌న్యూస్: ఈపూరు శాఖా గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరం 16వ రోజు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రంథాలయ అధికారి శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత,కలలను వెలికి తీసి తగిన శిక్షణ ఇస్తే జీవితంలో ఎంత అభివృద్ధి సాధిస్తారని ఆయన అన్నారు.గ్రంథాలయం లో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనం, నీతి కథలు చెప్పడం తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.విద్యార్థుల్లో ఉన్న కలను వెలికి తీసేందుకు ప్రభుత్వం వేసవిలో ఇలా సెక్షన్ ఇవ్వడం హర్షనీయమన్నారు.

## ఆంజనేయ స్వామికి విశేష అభిషేకాలు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్

స్థానిక మారుతీనగర్ మారుతీ దేవాలయంలో హనుమత్ జయంతి సందర్భంగా సోమ వారం స్వామికి విశేష అభిషేకాలు జరిగా యి. స్వామి మూల విరాట్‌కు మహన్యా సపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ జరిగాయి. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిం చారు. రాత్రి సువర్చలా సమేత ఆంజనే యస్వామి ఉత్సవమూర్తులకు కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతరం స్వామి ఉత్సవమూర్తులకు నగరోత్సవం జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు భూ మోసంపై ఫిర్యాదు

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్

ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు 18 లక్షలు తీసుకొని స్థలం రిజిస్ట్రేషన్ చేయకుండా మోసగించారని హైదరాబాదుకు చెందిన రిటైర్డ్ రెవెన్యూ సూపరింటెండెంట్ కన్నెగంటి దినకర రవీంద్రనాథ్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం మంగళగిరి అమరావతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ తాడికొండ మండలం నిడుముక్కల గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో వెంచర్ వేశారు. దానిలో 183 చ. గ స్థలం ఫ్లాట్ నెంబర్ 90. ను 18 లక్షల కు కొనుగోలు నిమిత్తం 15 డిసెంబర్ 2021 న కోటేశ్వరరావు కు 7 లక్షలు చెల్లించి ఎగ్రిమెంట్ చేయించుకోవటం జరిగింది అన్నారు. అదే నెలలో రిజిస్ట్రేషన్ నిమిత్తం 11 లక్షలు కోటేశ్వరరావు కు చెల్లించటం జరిగింది అన్నారు. అప్పటి నుండి నేటి వరకు స్థలం రిజిస్ట్రేషన్ చేయటం లేదు, నేను స్థలం నిమిత్తం చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం మంగళగిరి ఆత్మకూరు జాతీయ రహదారి ప్రక్కనే జంజనం కోటేశ్వరరావు నివాసంకు వెళ్లి డబ్బులు అయినా ఇవ్వాలని లేదా స్థలం రిజిస్ట్రేషన్ చేయాలని గట్టిగా అడిగినట్లు రవీంద్రనాథ్ తెలిపారు. కాబోయే మంగళగిరి




ఎమ్మెల్యేను నేనే, లక్ష ఓట్ల మెజారిటీతో గెలవబోతున్నాను. డబ్బులు ఇప్పుడు లేవని నెల సమయం కావాలని తన బాడీ గార్డులతో బయటకు నెట్టి వేయించారని రవీంద్రనాథ్ ఆరోపించారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో జంజనం కోటేశ్వరరావు భూ మోసంపై ఫిర్యాదు చేసినట్లు రవీంద్రనాథ్ తెలిపారు.

# కరెంట్ అఫైర్స్

## జాతీయం

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో త్వరలో చేపట్టనున్న గగన్‌యాన్ యాత్ర ద్వారా అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములను ప్రధాని నరేంద్రమోదీ దేశానికి పరిచయం చేశారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లాను పరిచయం చేశారు.
- రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు.
- జాతీయ పౌరుల రిజిస్టర్(ఎన్ఆర్‌సీ)ని తమ రాష్ట్రంలో అమలు చేయాలని మణిపూర్ శాసన సభ మరోసారి తీర్మానం చేసింది.
- 2018లో దేశ వ్యాప్తంగా 12,852 చిరుతలుండగా 2022 నాటి ఆ సంఖ్య 13,874కు చేరుకున్నది.
- దేశంలో 2029 నుంచి లోక్‌సభతోపాటే అన్ని రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి లా కమిషన్ సిఫారసు చేసింది.
- ఒక అపరిచిత మహిళను 'డార్లింగ్' అని పిలవడం లైంగిక వేధింపుల కిందకే వస్తుందని, చట్ట ప్రకారం నిందితుడు శిక్షార్హుడేనని కలకత్తా హైకోర్టు స్పష్టంచేసింది.
- నీటి లోపల నిఘా కోసం ఐఐటీ మండి, ఐఐటీ పాలక్కడ్‌కు చెందిన పరిశోధకులు అధునాతన మెరైన్ రోబోను అభివృద్ధి చేశారు. సముద్ర జలాలు, ఇతర నీటి వనరుల్లో అట్టడుగుకు సైతం చేరుకొని పని చేసేలా ఈ రోబోను రూపొందించారు.
- ప్రసిద్ధ గాయకుడు, భగవద్గీత గాన, ప్రవచన, ప్రచార కర్త, డాక్టర్ ఎల్‌వీ గంగాధరశాస్త్రికి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది.
- ప్రసిద్ధ కూచిపూడి కళాకారులు రాజారెడ్డి, రాధారెడ్డిలను అకాడమీ రత్నలుగా సంగీత నాటక అకాడమీ ఎంపిక చేసింది.
- ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన పూర్తయింది ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం మొత్తం ఆస్తిలో ఏపీకి 58.32%, తెలంగాణకు 41.68% చెందే విధంగా రెండు రాష్ట్రాలు పరస్పరం అంగీకరించాయి
- దేశంలోనే మొట్టమొదటి నదీ గర్భ మెట్రో మార్గాన్ని ప్రధాని మోదీ పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ప్రారంభించారు. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్‌లో భాగంగా ఈ 4.8 కిలోమీటర్ల ఎస్ప్లనడే-హౌరా మైదాన్ సెక్షన్‌ను నిర్మించారు. హౌరా మెట్రోస్టేషన్ దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్. ఇది భూఉపరితలానికి 32 మీటర్ల లోతులో ఉంటుంది. మెట్రో కారిడార్ మార్గం పొడవు 16.6 కిలోమీటర్లు, 10.8 కిలోమీటర్లు భూగర్భంలో ఉంటుంది.



- దేశంలో ప్రభుత్వ సారథ్యంలోని తొలి ఓటీటీ ప్లాట్‌ఫాం సీస్పేస్ (CSpace)ను కేరళ సీఎం పినరయి విజయన్ ప్రారంభించారు.
- 2030 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 10లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అంచనా వేశారు
- కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత చాట్‌జీపీటీకి పోటీగా దేశీయంగా అభివృద్ధి చేసిన భారత్‌జీపీటీ 'హనుమాన్' త్వరలో అందుబాటులోకి రానున్నది. ఈ లాంగ్వేజ్ మాడల్ తెలుగు, హిందీ, తమిళం సహా 11 దేశీయ భాషల్లో సేవలందిస్తుంది.
- కేరళలోని తిరువనంతపురం కేటీసీటీ ఉన్నత పాఠశాలలో హ్యూమనాయిడ్ ఏఐ టీచర్ 'ఐరిస్' ను ఆవిష్కరించారు. రోబోటిక్స్, జెనరేటివ్ టెక్నాలజీని ఉపయోగించి 'మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.
- చంద్రయాన్-4 పేరుతో మరో మిషన్‌కు ఇస్రో సిద్ధమైంది. ఈ ప్రయోగం రెండు దశల్లో ఉంటుందని, ఇందుకోసం రెండు వాహక నౌకలను సిద్ధం చేస్తున్నట్టు ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఇటీవల జరిగిన నేషనల్ సైన్స్ సింపోజియం కార్యక్రమంలో మాట్లాడుతూ తెలిపారు. చంద్రునిపై నుంచి రాళ్లు, మట్టి సమూనాలను తీసుకు రావటం లక్ష్యంగా పెట్టుకుంది. చంద్రయాన్-4లో ప్రొపల్షన్, డిసెండర్, అసెండర్, ట్రాన్స్‌ఫర్, రీ ఎంట్రీ అనే ఐదు రకాల మాడ్యూల్స్ ఉంటాయి.
- వ్యూహాత్మక నౌకా స్థావరమైన ఐఎన్ జటాయును లక్షద్వీప్ దీవుల్లోని మినీకాయ్ ద్వీపంలో భారత ప్రభుత్వం ప్రారంభించింది.
- ముఖ్యమంత్రి సమ్మాన్ యోజన కింద 18 ఏళ్లు దాటిన మహిళలందరికీ నెలకు రూ. 1000 భృతి అందచేయనున్నట్టు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది.
- లంచం కేసుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలకు రక్షణ ఇవ్వలేమని సుప్రీంకోర్టు తెలిపింది. ఆర్టికల్ 105, 194ను సాకుగా చూపి వాళ్లు విచారణ నుంచి తప్పించుకోవడం కుదరదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. పార్లమెంట్‌లో సభ్యులు ఏదైనా మాట్లాడినా లేక ఓటు వేసినా అలాంటి కేసుల్లో ఆర్టికల్ 105(2)ప్రకారం ఎంపీలకు పూర్తి రక్షణ ఉంటుంది. ఆ ఆర్టికల్ ప్రకారం వారిని విచారించడం కుదరదు.



- సమాజ సేవకురాలు, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభ ఎంపీగా రాష్ట్రపతి ముర్ము శుక్రవారం నామినేట్ చేశారు.
- కర్ణాటక ప్రభుత్వం విద్యుత్తు బైక్ ట్యాక్సీ సేవలపై మార్చి 6 నుంచి నిషేధం విధించింది.
- కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి వెంటనే దాన్ని ఆమోదించారు. ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ పదవీకాలం 2027 వరకు ఉన్నది.
- సముద్రంపై సైనిక గస్తీలో అత్యంత కీలకమైన మానవ రహిత వాహనం 'హీవ్' (అధిక సామర్థ్య స్వయం ప్రతిపత్తి జలాంతర్గ వాహనం) పరీక్షలు విజయవంతమయ్యాయని డీఆర్‌డీవో వెల్లడించింది. కొచ్చిలోని కొచిన్ షిప్‌యార్డ్ వద్ద నిర్వహించిన మొదటి 'ఉపరితల రన్'లో 'హీవ్' అన్ని రకాల లక్ష్యాల్ని పూర్తి చేసిందని డీఆర్‌డీవో తెలిపింది.
- మిజోరాం అసెంబ్లీకి తొలిసారిగా ఓ మహిళ స్పీకర్‌గా ఎంపికయ్యారు. జోరమ్ పీపుల్స్ మూవ్ మెంట్ నాయకురాలు, ఎమ్మెల్యే బారిల్ వన్నెహ సాంగిని మార్చి 7న జరిగిన అసెంబ్లీ సెషన్‌లో స్పీకర్‌గా ఎంపికయ్యారు.
- ద్వారకా ఎక్స్ ప్రెస్ 8 లైన్ల రహదారిను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇది దేశంలోనే తొలి ఎలివేటెడ్ రోడ్. 8 లైన్ల రహదారితో దేశ రాజధాని ఢిల్లీ-గురుగ్రామ్ వద్ద రద్దీ తగ్గనుంది
- చంద్రయాన్-3 ల్యాండింగ్ సైట్‌కు అధికారికంగా 'శివశక్తి' పాయింట్ అని పేరు పెట్టేందుకు పారిస్‌లోని ఐఏయూ ఆమోదం తెలిపింది.
- ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21 రాత్రి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఒక కుంభకోణం కేసులో సీఎం పదవిలో ఉండగానే ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన తొలి రాజకీయ నేత అరవింద్ కేజ్రీవాల్.
- భారత్‌లో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, 1 శాతం జనాభా చేతిలో 40.1 శాతం సంపద ఉన్నది. 'భారతదేశంలో ఆదాయ, సంపదలో అసమానతలు, 1922 - 2023: ది రైజ్ ఆఫ్ ది బిలియనీర్ రాజ్' పేరుతో వివిధ అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకు చెందిన థామస్ పికెట్టి, లుకాస్ ఛాన్సెల్, నితిన్ కుమార్ భారతి ఒక నివేదిక రూపొందించారు.
- ప్రపంచంలోనే అత్యంత కలుషిత మెట్రోపాలిటన్ ప్రాంతంగా బీహార్‌లోని బెగుసరాయి నిలిచింది.
- మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ స్థాపనకు మహారాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది
- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్) ప్రధాన కార్యదర్శిగా కర్ణాటకకు చెందిన దత్తాత్రేయ హొసబళె తిరిగి ఎన్నికయ్యారు.
- దేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న భారతదేశపు మొట్టమొదటి పునర్వినియోగ లాంచ్ వెహికల్ 'పుష్పక్ విమాన్'ను ఇస్రో విజయ వంతంగా పరీక్షించింది.
- కేరళ అసెంబ్లీ ఆమోదించిన నాలుగు బిల్లులపై సంతకాలు చేయకుండా జాప్యం చేస్తున్నారని, ఇందుకు కారణాలు కూడా చెప్పడం లేదని పేర్కొంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సుప్రీంకోర్టులో కేరళ ప్రభుత్వం పిర్యాదు చేసింది.
- టీబీ నుంచి రక్షణ కోసం అభివృద్ధి చేసిన 'ఎంటీబీవ్యాక్' టీకా క్లినికల్ ట్రయల్స్‌ను ప్రారంభించినట్టు భారత్ బయోటెక్ తెలిపింది.
- తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ నియమితులయ్యారు. తమిళిసై సౌందరరాజన్ రాజీనామాతో జార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్‌కు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయనే బాధ్యతలు నిర్వర్తిస్తారు.
- తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీలలో రొమ్ము క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) తాజా అధ్యయనంలో వెల్లడైంది. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 2012-2016 మధ్య ఈ అధ్యయనం జరిగింది. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో రొమ్ము క్యాన్సర్ బాధితుల సంఖ్య తక్కువగా ఉన్నది.
- నేల స్వభావాన్ని గుర్తించేందుకు వీలుగా ఇక్రిశాట్ పరిశోధకులు 'ప్లాస్మా ఆప్టికల్' సాయిల్ టెస్టింగ్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు.
- మైక్రోసాఫ్ట్ తన విండోస్, సర్ఫేస్ విభాగాల అధిపతిగా భారతీయ మూలాలున్న ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి పవన్ దావులూరిని నియమించింది.
- మియామి ఓపెన్ ఫైనల్‌లో భారత స్టార్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న, ఆస్ట్రేలియా సహచరుడు మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి పురుషుల డబుల్స్ ఫైనల్ పోరులో 6-7 (7-3), 6-3, 10-6 తేడాతో ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా), ఆస్టిన్ క్రాయిసెక్ (అమెరికా)పై గెలిచింది. ఈ విజయం ద్వారా 44 ఏళ్ల వయసులో 'ఏటీపీ మాస్టర్స్ 1000' టైటిల్ నెగ్గిన ఆటగాడిగా బోపన్న చరిత్ర సృష్టించాడు.



- వన్డేల్లో 50 సెంచరీలతో రికార్డు నెలకొల్పిన భారత స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లి తాజాగా టీ20ల్లో వంద అర్ధ శతకాలు చేశాడు.
- చిప్కో, సర్వోదయ ఉద్యమాల నేత, సామాజిక కార్యకర్త మురారి లాల్ (91) రుషికేశ్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూశారు. చిప్కో ఉద్యమానికి నాంది ఐన దశోలీ గ్రామ స్వరాజ్య మండల్‌కు మురారీలాల్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన తన గ్రామంలోని బంజరు భూములను సస్యశ్యామలంగా మార్చడం తోపాటు సహజ వనరుల సంరక్షణ, వినియోగానికి సంబంధించి వినూత్న విధానాలను రూపొందించారు.
- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం జెడ్ క్యాటగిరీ వీఐపీ భద్రత కల్పించింది.
- భారత సైన్యం దేశీయంగా అభివృద్ధి చేసిన 'మ్యాన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్'ను విజయవంతంగా పరీక్షించింది.
- ప్రపంచంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఐఐఎం-అహ్మదాబాద్ టాప్-25లో నిలిచింది. ఐఐఎం-బెంగళూరు, ఐఐఎం-కలకత్తా టాప్-50లో చోటు సాధించాయి.
- భారత్‌లో బ్రిటీష్ హైకమిషనర్‌గా లిండి కామెరాన్ నియమితులయ్యారు.
- విజయవాడలో జన్మించి, అమెరికాలో నివాసముంటున్న గోపీచంద్ తోటకూర(30) మొట్టమొదటి సారిగా వ్యక్తి అంతరిక్షానికి వెళ్లనున్న తెలుగు వ్యక్తిగా రికార్డు సృష్టించాడు. ఎన్ఎస్-25 మిషన్ పేరుతో చేపట్టనున్న అంతరిక్ష యాత్రకు బ్లూ ఆరిజిన్ సంస్థ ఎంపిక చేసిన ఆరుగురిలో గోపీచంద్ తోటకూర ఒకరు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ బ్లూ ఆరిజిన్.
- ప్రజాశాంతి పార్టీకి ఎన్నికల కమిషన్ కుండ గుర్తు కేటాయించింది. ఇన్నాళ్లు ఆ పార్టీకి హెలికాప్టర్ గుర్తు ఉండేది.
- జులైలో హైదరాబాద్ వేదికగా కృత్రిమ మేధ సదస్సు నిర్వహిస్తారు.
- తెలుగమ్మాయి, ఇండియన్ అమెరికన్ నటి అవంతిక వందనపు ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీ దక్షిణాసియా పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక అయ్యారు.
- ప్రతిష్ఠాత్మక టైమ్ మ్యాగజైన్ అత్యంత 100 మంది ప్రభావశీలుర జాబితా-2024లో భారత దేశానికి చెందిన పలువురు ప్రముఖులు చోటు దక్కించుకొన్నారు. వీరిలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, బాలీవుడ్ నటి ఆలియా భట్, ఒలింపియన్ రెజ్లర్ సాక్షి మాలిక్, నటుడు దేవ్ పటేల్ తదితరులు ఉన్నారు. అజయ్‌బంగా ప్రపంచ బ్యాంక్‌కు అధ్యక్షుడైన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని సాక్షి మాలిక్ సీనియర్ రెజ్లర్లతో కలిసి ధర్నా నిర్వహించి వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.
- భారత నౌకాదళ తదుపరి చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠిని నియమించారు.
- 'భారత బీమా నియంత్రణ, అభివృద్ధి సాధికారిక సంస్థ' (ఐఆర్‌డీఏఐ) ఆరోగ్య బీమా పథకాలకు ప్రస్తుతం ఉన్న 65 ఏళ్ల వయో పరిమితిని తొలగించింది.
- భారత యువ సంచలనం గుకేశ్ ఫిడే క్యాండిడేట్స్ టోర్నీలో విజయం సాధించి 17 ఏళ్లకే టైటిల్ దక్కించుకున్న అతిపిన్న వయస్కుడిగా రికార్డుల్లో కెక్కాడు.

# రాష్ట్ర ప్రజలకు ఈసారి ముందే రానున్న దీపావళి పండుగ



## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి వినుకొండ అభ్యర్థి జీవీ ఆంజనేయులు

వినుకొండ మేజర్‌న్యూస్: వైసీపీ ఓటమితో రాష్ట్ర ప్రజలకు ఈసారి దీపావళి పండుగ ముందే రానుందన్నదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి వినుకొండ అభ్యర్థి జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక పార్టీ ఆఫీసులో సోమవారం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జీవి మాట్లాడుతూ ఈ దెబ్బతో రాష్ట్రానికి పట్టిన దరిద్రం మొత్తం వదిలి పోబోతోందని, ఆంధ్రప్రదేశ్‌కు పట్టిన పీడ,జగన్ దుష్టగ్రహణం తొలగిన రోజుగా జూన్ 4 చరిత్రలో నిలిచి పోతుందని జగన్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి భారీ విజయం సాధిస్తుందని తాము మొదట్నుంచీ చెబుతున్నామని, ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా అదే తేల్చాయన్నారు. మంగళవారం ఫలితాల్లో కూటమి అంతకు మించిన ఆధిక్యాల తో అత్యధిక సీట్లతో అధికారం కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి, వైకాపా దొంగే పోలీసు వెనకాల పడ్డట్లు ఎన్నికలసంఘం, అధికారులపై ఎదురు కేసులు పెడుతూ కౌంటింగ్‌ను అడ్డుకోవాలని, ఆలస్యం చేయాలని కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. ఇదే సమయంలో హైకోర్టు నుంచి సుప్రీం వరకు వైకాపా పసలేని కేసులు,అర్థం లేని వాదనలతో నవ్వులపాలవుతోన్న వైకాపాకు పోస్టల్ బ్యాలెట్ల విషయంలో ఎందుకంత ఉలికి పాటని ప్రశ్నించారు. పోస్టల్ బ్యాలెట్‌పై హైకోర్టు స్పష్టం చేసినా సుప్రీంకోర్టు వరకు వెళ్లి మరీ మళ్లీ మొట్టికాయలు వేయించుకున్నారని ఎద్దేవా చేశారు. భగవంతుడి,ప్రజల ఆశీస్సులు చంద్రబాబుకే ఉన్నాయన్న జీవీ ఆయన 150కి పైగా స్థానాలతో 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని స్పష్టం చేశారు. అంతులేని అరాచకాలు, స్వయంకృతాప రాధాలో జగన్ ప్రభుత్వం ప్రజల హృదయాల్లో ఎప్పుడో ఓడిపోయిందన్నారు. చేసినవి చాలక ఇప్పుడు సజ్జల,పేర్ని నాని లాంటి పనికిమాలిన వ్యక్తులు అధికారుల్ని బెదిరిస్తున్నారని అలాంటి సంఘ విద్రోహ శక్తులను జైలులో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సంఘం ఆ పని చేస్తేనే కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తవుతుందన్నారు. పిన్నెల్లి లాంటి అరాచక శక్తులను తెలుగుదేశం ప్రభుత్వంలో వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు వినుకొండ నియో జవర్గానికి సంబంధించి బూతులు, భూకబ్జాల బ్రహ్మ నాయుడుని సాగనంపేందుకు ఎదురు చూసిన ప్రజలంతా అతడిని ఇప్పుడు చిత్తుచిత్తుగా ఓడించబోతు న్నారన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకం, బాధ్యత నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. వరికెపూడిశెల ప్రాజెక్టు, పల్నాడు వాటర్ గ్రిడ్‌ను పూర్తి చేసి ఇంటింటికీ తాగునీటిని ఇస్తామని, పట్టణంలో ఎన్ఎస్పీ కాలనీ అభివృద్ధితో పాటు ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామన్నారు. వినుకొండ ఘాట్ రోడ్ పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని వెల్లడించారు. కౌంటింగ్ రోజు తెలుగు దేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని కోరారు. అనంతరం మాజీ మక్కెన మల్లికార్జునరావు మాట్టడుతూ చంద్రబాబు నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుఖాయం అన్నారు. వినుకొండ నుంచి జీవీ ఆంజనేయులు మంచి మెజార్టీతో గెలవబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కూడా నూటికి నూరం శాతం గెలు స్తారని తెలిపారు. ఇది ప్రజల్లో కోరుకున్న,వారే తీసుకు వచ్చిన మార్పుఅని వ్యాఖ్యానించారు. ఐదేళ్లుగా జరిగిన అన్యాయం, దుర్మార్గంపై ప్రజలు మౌనంగా భరించి ఈ ఎన్నికల్లో వైకాపాకు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు మక్కెన అమరావతి, పోలవరం నిర్మాణంతో పాటు పల్నాడుకు గోదావరి జలాలు తెచ్చుకోవాలంటే చంద్రబాబు అయితేనే సాధ్యమని భావించి ప్రజలంతా ఒక సంకల్పంతో తెలుగుదేశం కూటమికి మద్దతిచ్చారని అన్నారు.

## కౌంటింగ్ సెంటర్‌కు పిన్నెల్లికి నో ఎంట్రీ



మాచర్ల మేజర్‌న్యూస్ః సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. అయితే మాచర్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి నరసరావుపేటలో జరిగే కౌంటింగ్ సెంటర్‌కి వెళ్లే అనుమతి లేదంటూ మంగళవారం సుప్రీంకోర్టు తీర్పు విలువరించింది. మే13న ఎన్నికల రోజు మాచర్ల నియోజకవర్గంలోని రెంటచింతల మండలం పాల్వాయి గేటు గ్రామంలో బూతు నెంబర్ 202లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేసిన వీడియోలు దేశమంతా వివిధ ప్రసారమాధ్యమాల ద్వారా హల్చల్ చేశాయి. ఈ ఘటనను కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకుంది. అదేవిధంగా ఆ మరుసటి రోజు కారంపూడిలో వైసిపి మూకలు కర్రలు,రాడ్లతో వందల సంఖ్యలో . నడిరోడ్డుపై హల్చల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి దాడులకు దిగాయి. ఈ ఘటనలన్నిటిని దృష్టిలో పెట్టుకొని అటు పోలీసు శాఖ కూడా శాంతి భద్రతలను అదుపు చేయడంలో విఫలమైనట్లు గుర్తించి కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో పాటు మరికొందరు పోలీసు అధికారులపై ఎన్నికల సంఘం సస్పెన్షన్ వేటు వేసింది. పల్నాడు జిల్లాలో కేవలం మాచర్ల, నరసరావుపేట నియోజకవర్గంలో జరిగిన అల్లర్లను దృష్టిలో పెట్టుకొని పల్నాడు జిల్లా ఎస్పీగా మల్లికా గార్గ్ ను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది.

ఇదిలా ఉండగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనతోపాటు ఆయన అరాచకాలు వరుసగా ఒక్కొక్కటి వెలుగు చూశాయి. దీంతో మాచర్ల నియోజక వర్గం పేరు దేశమంతటా నాలుగు రోజులు మారుమోగింది. ఈవీఎం ధ్వంసం కేసులో పిన్నెల్లి పై కేసు నమోదు అయిన వెంటనే ఆయన అజ్ఞాతలోకి వెళ్లారు. ఆ తర్వాత ఆయనకు ఏపీ హైకోర్టు ఈనెల 5వ తేదీ వరకు ఆయనపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోరాదు అంటూ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అంతేకాక ఆ తరువాత నమోదైన మూడు హత్యయత్నం కేసుల్లో కూడా హైకోర్టు మరోసారి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ విషయం పై సుప్రీంకోర్టు హైకోర్టు నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కౌంటింగ్ సెంటర్ కు వెళ్లేందుకు అనుమతి లేదని అంతేకాక ఆ పరిసర ప్రాంతాల్లో కూడా ఆయనను ప్రవేశించకుండా చూడాలని సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘానికి సూచించింది. దీంతో పిన్నెల్లి అభిమానులు బిగ్ షాక్కు గురయ్యారు.



## భాష్యం విజయం తథ్యం

- –కూటమి పార్టీకే ప్రజల మద్దతు
- –అఖండ మెజార్టీతో భాష్యం విజయం సాధిస్తారు
- –అన్య కులాల ఐక్యతతోనే టిడిపికి ఓట్లు వేశారు
- –నరసరావుపేట పార్లమెంట్ రైతు కార్యదర్శి భాష్యం ఆంజనేయులు

పెదకూరపాడు మేజర్‌న్యూస్: వ్యక్తిగతంగా గాని వ్యాపారాల్లో గాని రాజకీయాల్లో గాని ప్రజల పక్షపాతిగా నిలబడి పోరాటం చేసే ప్రజాక్షేమం కోరుకునే మా ప్రజానేత పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ విజయం తథ్యం మని నేడు వెలువడే ఎన్నికల ఫలితాల్లో అఖండ మెజారిటీతో భాష్యమును గెలవబోతున్నారని నరసరావుపేట పార్లమెంట్ రైతు కార్యదర్శి భాష్యం ఆంజనేయులు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుత ప్రభుత్వం పై విరక్తి చెంది రాష్ట్రంలో మార్పు కోరుకొని ఎన్నికల రోజు అర్ధరాత్రి వరకు క్యూలో నిలబడి ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధి కోసం వారి వంతు వారు కృషి చేశారని ప్రతి ఒక్కరూ నేడు ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రతి ఒక్కరు తపిస్తున్నారని ఆయన అన్నారు సోమవారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీపై ప్రజా వ్యతిరేక తీవ్రస్థాయిలో కనిపించిందన్నారు కూటమి పార్టీల అభ్యర్థులకి ప్రజలు మద్దతు పలికి సైకిల్ గుర్తుకు ఓట్లు వేశారన్నారు ప్రధానంగా బీసీలంతా ఐక్యతతో అన్యకులాల కలిసికట్టుగా పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌ను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని స్వచ్ఛందంగా ఓట్లు వేయడమే కాకుండా ఓటింగ్ శాతం పెరిగే విధంగా చేసిన కృషి అమోఘం అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి బంగారు బాటలో నడిపించేందుకు భాష్యం ప్రవీణ్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరింత గొప్పగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రథమ పీఠం వేస్తారని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నలుపెట్టుకొని ప్రజా రంజక పాలన సాగించబోతున్నారని అన్నారు. భాష్యం లాంటి స్వచ్ఛమైన నాయకుడితో రాజకీయ అడుగులు వేయడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.

## సభలు, సమావేశాలకు అనుమతి రద్దు: డిఐజి గోపీనాథ్

- –కౌంటింగ్ రోజు అన్ని గ్రామాలపై ప్రత్యేక నిగా
- –కౌంటింగ్ రోజు అల్లర్లకు గొడవలు చేసే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తాం
- –144 సెక్షన్ అమల్లో ఉండగా ముగ్గురు కలిసి రోడ్డు మీద రావడానికి అనుమతులు లేవు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉన్న కారణంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామం పై ప్రత్యేక మెగా పెట్టామని ఎక్కడ కూడా సభలో సమావేశాలకు అనుమతులు లేవని ఓట్లు లెక్కింపు రోజున ఎలాంటి పరిస్థితుల్లో సవాళ్లు ఎదురైన వాడిని అధిగమించడానికి పోలీసులు ఇప్పటినుండే సమాయత్తమై ఉన్నారని సందేశాన్ని జిల్లా ప్రజలకు సమాచారం ఇచ్చామన్నారు. ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి లో అమలులో ఉందని అలాగే సెక్షన్ 144 సి ఆర్ పి సి సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ కూడా అమలులో ఉందని డిఐజి గోపీనాథ్ సోమవారం తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి హింసాత్మక చర్యలకు పాల్పడితే అటు వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు ఆయన తెలియజేశారు. కౌంటింగ్ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన రౌడీషీటర్లు ట్రబుల్ మాంగులర్లను అవసరమైన మేరకు బైండోవర్ హౌస్ అరెస్టులు చేయడం జరుగుతుందని అసాంఘిక శక్తులకు అడ్డుకట్టు వేసేందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డిఐజి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి డిఎస్పి గురునాథ్ బాబు సిఐ మంగారావు ఎస్సై వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.